క్లుప్తంగా

నేటి నుంచి అధికారుల పర్యటన

కథలాపూర్: మండలంలో పంట రుణాలు మాఫీ కాని రైతుల వివరాల సేకరణకు శుక్రవారం నుంచి వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తారని మండల నోడల్ అధికారి శేఖర్ తెలిపారు. రుణం మాఫీ కాని రైతులు ఆధార్ కార్డు, పట్టదారు పాసు పుస్తకం, బ్యాంక్ ఖాతా, రేషన్ కార్డు జిరాక్సులు, అఫిడవిట్‌లు గ్రామాలకు వచ్చే ఏఈవోలకు ఇవ్వాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక


నక్షత్ర

మల్యాల: మండల కేంద్రంలోని శ్రీవాగ్దేవీ పాఠశాలకు చెందిన విద్యార్థిని పులి నక్షత్ర శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్‌స్వామి ప్రజ్ఞా వికాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. జిల్లాస్థాయిలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో బుర్ర వర్షిణి, సిద్దెంకి అక్షయ ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు. సెప్టెంబర్ 2న ముచింతల్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పులి నక్షత్ర పాల్గొననుంది.

ప్రతి ఇంటికెళ్లి సర్వే చేయాలి


ఎర్దండిలో సర్వే పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రసాద్

ఇబ్రహీంపట్నం: గ్రామాల్లోని బీఎల్‌వోలు ప్రతి ఇంటికెళ్లి ఓటర్ల జాబితా సవరణ సర్వే చేయాలని తహసీల్దార్ ప్రసాద్ సూచించారు. గురువారం కొజన్‌కొత్తూర్, ఎర్దండి, కోమటి కొండాపూర్, వర్షకొండ గ్రామాల్లో బీఎల్‌వోలు చేస్తున్న సర్వేను పరిశీలించారు. ఆర్‌ఐ గంగాధర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ


రోహితను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, పీడీ

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని పల్లెర్ల రోహిత జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నాగసుధారాణి తెలిపారు. జులై 22 నుంచి 25 వరకు తమిళనాడులోని ఎస్ఎస్ఎన్ యూనివర్సిటీలో జరిగిన అండర్–14 బాలికల విభాగంలో రోహిత ఉత్తమ ప్రతిభ కనబర్చారు. రోహితను గురువారం ప్రిన్సిపాల్, పీడీ వినీత్‌కుమార్, అజీమ్ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు.

పాఠశాల క్రీడల విజేతలు వీరే..

సారంగాపూర్: మండల పాఠశాల క్రీడల్లో గురువారం విజేతలుగా నిలిచిన విద్యార్థుల వివరాలను ఎంఈవో వాసం భీమయ్య వెల్లడించారు. అండర్ 14 బాలుర విభాగంలో కబడ్డీలో విన్నర్ సారంగాపూర్, రన్నర్ అర్పపల్లి, వాలీబాల్ విన్నర్ అర్పపల్లి, రేచపల్లి, ఖోఖోలో మొదటి స్థానంలో సారంగాపూర్, రెండో స్థానంలో కోనాపూర్ విద్యార్థులు నిలిచారు. అండర్ 17 బాలుర కబడ్డీలో విన్నర్‌గా రేచపల్లి, రన్నర్‌గా సారంగాపూర్, వాలీబాల్‌లో రేచపల్లి విజేతగా, రెండో స్థానంలో సారంగాపూర్, ఖోఖో విభాగంలో విన్నర్‌గా సారంగాపూర్, రన్నరప్‌గా కోనాపూర్ విద్యార్థులు నిలిచారు.

నిరుపేదలకు భరోసా సీఎంఆర్ఎఫ్

మల్యాల: సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఆర్థిక భరోసానిస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 195 మంది లబ్ధిదారులకు రూ.36లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం స్థానిక మహాలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో అందజేశారు. కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనంద రెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి, ముత్యం శంకర్, నేరెళ్ల సతీశ్‌రెడ్డి, మ్యాక సాయి, నర్సింహారెడ్డి, వంశీ, లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

కిట్లు సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల: ప్రతిరోజు దివ్యాంగ విద్యార్థులు ఇంటి వద్ద, పాఠశాలలో టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ కిట్లు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో గాయత్రి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రభుత్వ జాతీయ మేధో దివ్యాంగ వక్తుల సాధికారత సంస్థ ఆధ్వర్యంలో కిట్లను అందజేశారు. సంస్థ కోఆర్డినేటర్ లకన్‌బాబు, జిల్లా సాహిత విద్య కోఆర్డినేటర్ మహేశ్, ప్రధానోపాధ్యాయులు చంద్రకళ పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం కేజీబీవీలో కూరగాయలు, బియ్యంతో తీర్చిదిద్దిన అక్షరాలు


మొగిలిపేటలోని ప్రాథమిక పాఠశాలలో అ ఆకృతిలో విద్యార్థులు

ఘనంగా తెలుగు భాష దినోత్సవం

జగిత్యాల: గురువారం తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష ఎంతో తీయనైందని, అమ్మ భాష తెలుగు భాష అని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అన్నారు. ప్రమోద్‌కుమార్, శ్రీలత, చంద్రయ్య, సంగీతరాణి, జమున పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో తెలుగు భాష దినోత్సవం ఆగస్టు 29 కేజీబీవీ ఇబ్రహీంపట్నం అనే అక్షారాలను టమాటాలు, దొండకాయ, బియ్యం గింజలతో ఏర్పాటు చేశారు. ఎస్‌వో రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయికల్: పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ బాలె శేఖర్ తెలుగు కవి, రచయితల గురించి విద్యార్థులకు వివరించారు. కరస్పాండెంట్ జయశ్రీ, డైరెక్టర్ నిఖిల్ పాల్గొన్నారు.

మల్లాపూర్: మొగిలిపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తెలుగు పద్యాలు, పాటలు, పొడుపు కథలు, గేయాలు పాడడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు.

క్రీడలపై శ్రద్ధ చూపాలి


వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్


మల్యాల: ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

జగిత్యాల: క్రీడలపై ప్రతిఒక్కరూ శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా మినీస్టేడియంలో వివిధ క్రీడలను ప్రారంభించారు. వివేకానంద స్టేడియం అభివృద్ధికి కృషి చేశానని పేర్కొన్నారు. వివిధ పోటీల్లో జిల్లా అధికారులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ రాంబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, కౌన్సిలర్ నవీన్, జిల్లా అధికారులు నరేశ్, సాయిబాబా, కమిషనర్ సమ్మయ్య, రవి, డీవైఎస్‌వో రవికుమార్ పాల్గొన్నారు. అంతకుముందు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎస్.కిశోర్ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసున్నారు.

మల్యాల: చదువుతోపాటు విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీసేందుకు క్రీడలకు సైతం ప్రాధాన్యమివ్వాల్సిన అవసరముందని మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాల కరస్పాండెంట్ పోకల నరేశ్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు శ్రీవాగ్దేవి పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాయికల్: పీఈటీలు పారిపల్లి గంగాధర్, బత్తిని భూమయ్య, ఆకు రాజేందర్‌ను సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలోని క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను అందజేశారు. లయన్స్ క్లబ్ మాజీ జెడ్సీ మ్యాకల రమేశ్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేశ్, వాసం ప్రసాద్, దాసరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: అంబారిపేట, కథలాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించారు. హెచ్‌ఎంలు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: పాత బస్టాండ్ వద్ద జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు పాల్గొని మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సుఖేందర్ తదితరులున్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి


సంగెం–శ్రీరాంపూర్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వాహిని

మల్లాపూర్: సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, మండల వైద్యాధికారి డాక్టర్ వాహిని అన్నారు. గురువారం సాతారం, సంగెం–శ్రీరాంపూర్ గ్రామాల్లో నిర్వహించిన హెల్త్ క్యాంప్‌లో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పీహెచ్‌సీ సీహెచ్‌వో రామ్మోహన్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ఎంపిక పోటీలు ప్రారంభం

పెగడపల్లి: మండలంలో మూడు రోజులపాటు జరిగే మండలస్థాయి క్రీడా ఎంపిక పోటీలు గురువారం పెగడపల్లి ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించినట్లు పీడీ రమేశ్ తెలిపారు.

కోరుట్ల రూరల్: సెప్టెంబర్ 2 నుంచి నిర్వహించే మండలస్థాయి క్రీడా పోటీల నిర్వహణపై మండల విద్యాధికారి గంగుల నరేశం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

చెరువు మత్తడి రాళ్ల తొలగింపుపై ఫిర్యాదు


ఎస్సారెస్పీ ఈఈకి ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

మెట్‌పల్లిరూరల్: తమ గ్రామ చెరువు మత్తడికి సంబంధించిన రాళ్లను తొలగించడంపై బండలింగాపూర్ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఎస్సారెస్పీ, రెవెన్యూ, పంచాయతీ అధికారులను గురువారం కలిసి రెండు ఫీట్ల మేర తొలగించారని విన్నవించారు. మత్తడి తొలగింపుతో చెరువులోని నీరు వృథాగా పోతోందని, కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే ఈ చర్యకు పాల్పడుతున్నారన్నారు. వీడీసీ చైర్మన్ రాజం, సభ్యులు గంగాధర్, ఖాదర్, మహేందర్, శివయ్య, శంకర్, రాజేందర్, పోశయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులుండొద్దు

మల్లాపూర్: ఓటరు జాబితా సవరణల్లో తప్పులు దొర్లకుండా సర్వేను పకడ్బందీగా చేపట్టాలని కోరుట్ల ఆర్డీవో ఆనంద్‌కుమార్ అన్నారు. సాతారంలో పర్యటించారు. బీఎల్వోలు ఇంటింటి సర్వేలో ఓటరు జాబితాలో సవరణలపై అవగాహన కల్పించాలని, ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని పేర్కొన్నారు. తహసీల్దార్ వీర్‌సింగ్, ఆర్‌ఐ సురేశ్, బీఎల్వోలు పాల్గొన్నారు.

వార్డుల విభజన పరిశీలన

కోరుట్ల రూరల్: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో నిర్వహిస్తున్న వార్డుల విభజన ప్రక్రియను ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డీవో, మండల ప్రత్యేక అధికారి ఆనంద్‌కుమార్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఎంపీడీవో రామకృష్ణ పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

మల్లాపూర్: గ్రామాల్లో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీవో జగదీశ్ అన్నారు. గురువారం సిరిపూర్ గ్రామంలో పర్యటించారు. నిల్వ నీటిని తొలగించడం, చేతులు కడగడంలో మెళకువలపై గ్రామస్తులకు అవగాహన కల్పించడంతోపాటు నాడేపు కంపోస్టు, నర్సరీలను సందర్శించి పరిశీలించారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తుండడంతో గణనీయ మార్పు చోటుచేసుకుంటోందన్నారు. కార్యదర్శి నరేశ్, ఏఎస్ఎం రజియా సూల్తానా, ఆశ కార్యకర్త సరిత, కారోబార్ రమేశ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం


ప్రమాణం చేస్తున్న చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ పాలకవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేసింది. చైర్మన్‌గా బోరిగం రాజు, వైస్ చైర్మన్‌గా ఎలాల వెంకట్‌రెడ్డి, కమిటీ సభ్యులు ప్రమాణం చేశారు. కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇచ్చిన మాట ప్రకారం రాజును చైర్మన్ చేశానని తెలిపారు. పదవి రాని వారు నిరాశపడొద్దని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మార్కెట్ కార్యదర్శి సురేందర్, మాజీ జెడ్పీటీసీ పురుషోత్తం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీలు పుష్పలత, దేవేందర్, నాయకులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: వ్యవసాయ మార్కెట్ శాఖలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఏజెన్సీ విధానం రద్దు చేయాలని కోరుతూ గురువారం ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు విన్నవించారు. దినేశ్, శ్రీనివాస్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

'హైడ్రా' తీరుపై ప్రజల్లో హర్షం

మల్లాపూర్: 'హైడ్రా' పనితీరుపై అన్ని వర్గాల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందని ఫిషర్మెన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ అన్నారు. హైదరాబాద్‌లో సీఎం ప్రధాన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని గురువారం కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో–కన్వీనర్ వాకిటి సత్యంరెడ్డితోపాటు కలిశారు. గోవర్ధన్‌రెడ్డి, కోమ్ముల చిన్నారెడ్డి ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత


అధికారులతో మాట్లాడుతున్న జ్యోతి

జగిత్యాల: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 1వ వార్డులో పర్యటించారు. కౌన్సిలర్ అనిల్, కమిషనర్ సమ్మయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రుణమాఫీ సర్వే

పెగడపల్లి: అర్హత ఉండి రుణమాఫీ జరగని రైతుల వివరాల కోసం వ్యవసాయ అధికారులు చేపట్టిన ఇంటింటా రుణమాఫీ సర్వే కొనసాగుతోంది. గురువారం నంచర్లలో రైతుల సర్వే నిర్వహించారు.

అందుబాటులో పశుగ్రాసం విత్తనాలు

జగిత్యాల: పాడి పశువులకు సంబంధించిన పశుగ్రాస విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ పూర్ణచందర్ అన్నారు. గురువారం పొలాస పశువైద్య కేంద్రంలో పాడి పశువులకు సంబంధించిన విత్తనాలను రైతులకు అందజేశారు.

టెండర్‌కు ఏడాది.. బీటీ రోడ్ల జాడేది..?


పెగడపల్లి నుంచి ఏడుమోటలపల్లి తండాకు తారు వేయనున్న రహదారి

పెగడపల్లి: మారుమూల తండాలకు రవాణా సదుపాయాలు మెరుగుపర్చేందుకు గత ప్రభుత్వం మంజూరు చేసిన బీటీ రోడ్ల నిర్మాణాలు అటకెక్కాయి. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు రోడ్ల నిర్మాణ పనులు చేసేందుకు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. మండలంలోని తండా రోడ్లను అభివృద్ధి చేయాలంటూ ప్రజాప్రతినిధులు, అధికారులకు చేసిన విజ్ఞాపనల మేరకు మండలంలోని రెండు తండాలకు బీటీ రోడ్లు నిర్మాణాలు చేపట్టేందుకు గిరిజన అభివృద్ధి శాఖ నుంచి రూ.4కోట్లు గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి చేసింది. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఏడుమోటలపల్లి తండా వరకు రూ.2కోట్లు, కీచులాటపల్లి నుంచి ధర్మారం మండలం నర్సింగాపూర్ తండా వరకు రూ.2కోట్ల చొప్పున మంజూరయ్యాయి. తండాలను అనుసంధానం చేసి మట్టి రోడ్లు తారు రోడ్లుగా మారుతాయని ఆశించిన ఆయా తండావాసుల ఆశలు అడియాశలయ్యాయి. నిధులు మంజూరు చేసి ఏడాది దాటినా పనుల జాడ లేక తారు రోడ్ల నిర్మాణం కలగానే మిగిలిపోయిందని తండావాసులు పేర్కొంటున్నారు. టెండర్లు పొందిన కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు రాక జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పీఆర్ ఏఈ శంషేరలీని సంప్రదించగా.. పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు. ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు ఆలోచన చేస్తున్నారని అన్నారు.



సారంగాపూర్: మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయ భవనం, జాగృతి మండల సమాఖ్య భవనం రోజురోజుకు శిథిలమవుతున్నా అధికారులు దృష్టి సారించడం లేదు. దాదాపు 17 సంవత్సరాల క్రితం రూ.10లక్షలతో భవన నిర్మాణ పనులను కాంట్రాక్టర్ పూర్తి చేయకపోవడంతో స్లాబ్ పెచ్చులు ఊడుతున్నాయి. కిటికీల తలుపులు దెబ్బతింటున్నాయి. భవనం ముందు నుంచి చూస్తే బాగానే ఉన్నా.. వెనక భాగానా భవనం రోజురోజుకు దెబ్బతిని శిథిలమవుతోంది. పైన రెండో స్లాబ్ వేయడానికి సెంట్రింగ్ కట్టి వదలిపెట్టారు.

ఈ సమస్యపై సంప్రదించాల్సిన అధికారి రాజయ్య, ఏపీఎం సెర్ప్ కార్యాలయం, సారంగాపూర్ ఫోన్ నంబర్: 9177501054

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 94400 61630, 9705346643

బీజేపీ సభ్యత్వ నమోదుపై దిశానిర్దేశం

సారంగాపూర్: బీర్‌పూర్ మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు వర్క్‌షాపులో గురువారం జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి భోగ శ్రావణి పాల్గొని కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. బీర్‌పూర్ మండల అధ్యక్షుడు ఆడెపు నర్సయ్య, మాజీ జెడ్పీటీసీ పాత పద్మ, మాజీ సర్పంచ్ గర్షకుర్తి శిల్ప, ఉపాధ్యక్షుడు మల్లేశం, నాయకులు పాత రమేశ్, గర్షకుర్తి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల: సభ్యత్వ నమోదు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. గురువారం పట్టణ, రూరల్, అర్బన్ మండలాల్లో కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ, రంగు గోపాల్, నలువాల తిరుపతి, గంగన్న, దశరథరెడ్డి, కళావతి పాల్గొన్నారు.

భూపతిపూర్‌ను సందర్శించిన ఎన్ఐఆర్డీ కౌన్సిలర్


వివరాలు తెలుసుకుంటున్న సుధాకర్‌రెడ్డి

రాయికల్: భూపతిపూర్ గ్రామాన్ని గురువారం ఎన్ఐఆర్డీ కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి స్టడీ టూర్‌లో భాగంగా సందర్శించారు. పంచాయతీ రికార్డులు, మీసేవ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతివనాన్ని పరిశీలించారు. ఎంపీడీవో చిరంజీవి, ఎంపీవో సుష్మ, ఏపీవో దివ్య, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్, కార్యదర్శి హరికృష్ణ పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణ మాసం, ఆరుద్ర నక్షత్రం, ఏకాదశి సందర్భంగా గురువారం భక్తుల సందడి కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	11	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	02	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	02	1,008
నందీశ్వర నాన్ఏసీ	01	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	10	448
పార్వతీపురం స్పెషల్	08	672
పార్వతీపురం సాధారణ	7	336

- వేములవాడ

విప్ పరామర్శ

ధర్మపురి: విద్యుదాఘాతంతో మరణించిన రాందేని మహేశ్ కుటుంబాన్ని గురువారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పరామర్శించారు. రాయపట్నం గ్రామంలో బుధవారం సహకారం సంఘం గోదాం వద్ద యూరియా బస్తాలు దింపుతుండగా ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ ప్రమాదంలో హమాలీ మహేశ్ మృతిచెందిన విషయం తెలిసిందే.

మహేశ్ కుటుంబాన్ని సహకార సంఘం తరఫున ఆదుకుంటామని జిల్లా సహకార సంఘం అధికారి చెరుకు మనోజ్‌కుమార్ అన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మేడిపల్లి: గోవిందారం గ్రామంలో పాత్రికేయుడు పుల్లూరి దేవయ్య తండ్రి, మోత్కురావుపేట గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడి అన్న మరణించగా.. వారి కుటుంబాలను ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల: జిల్లా లీగల్ సర్వీస్‌లోని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. ఆఫీస్ అసిస్టెంట్ క్లర్ 2, ఆఫీస్ ప్యూన్ 2 ఉన్నట్లు తెలిపారు. ఈనెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

ధర్మపురి: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు గౌడుగు రఘుపతియాదవ్ అన్నారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం నేరెల్ల ప్రభుత్వ పాఠశాలలో టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. చంద్రశేఖర్, నలువాల రాజేంద్రప్రసాద్, ఆసం శ్రీనివాస్, రమేశ్, మధుసూదన్, రాజేశం తదితరులున్నారు.

అనుమతి లేకుండా డీజేలు పెడితే చర్యలు

జగిత్యాలక్రైం: అనుమతి లేకుండా డీజేలు పెడితే చర్యలు తప్పవని పట్టణ సీఐ వేణుగోపాల్ హెచ్చరించారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో డీజే నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం డీజే నిర్వాహకులను అర్బన్ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన జెడ్పీ మాజీ చైర్‌పర్సన్



జగిత్యాలరూరల్: ఎమ్మెల్సీ కవిత ఇటీవల జైలు నుంచి విడుదల కాగా.. గురువారం హైదరాబాద్‌లో కవితను జగిత్యాల జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత కలిశారు. ఆలింగనం చేసుకున్నారు.

కార్యవర్గం ప్రమాణ స్వీకారం

జగిత్యాల: ఆర్యవైశ్య సంఘం పట్టణ కార్యవర్గం ఇటీవల ఎన్నికైంది. గురువారం వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేపట్టారు. అధ్యక్షుడిగా వూటూరి నవీన్, కార్యదర్శిగా బొడ్ల రాజు, కోశాధికారిగా పెద్ది శ్రీనివాస్ ఎన్నికవగా.. జిల్లా అధ్యక్షుడు లింబాద్రి ప్రమాణ స్వీకారం చేయించారు.